ముఖ్యమంత్రి కార్యాలయము

తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన-2 25, మే, 2015

గౌతమ బుద్దుడి బోధనలు సమస్త మానవాళికి మార్గ నిర్దేశనం చేస్తాయని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు అన్నారు. ఆయన బోధనలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడానికి బౌద్ధ సాహిత్యం దోహద పడుతుందని అన్నారు. మహాబోధి సొసైటీ ఆధ్వర్యంలో ప్రచురించిన ''విశుద్ధి మార్గం'' గ్రంథాన్ని సోమవారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆవిష్కరించారు.

క్రీ.శ.4వ శతాబ్దంలో ఆచార్య బుద్ధ ఘోషుడు రచించిన బౌద్ధ మూల గ్రంథాలను 120 వాల్యూమ్‌లుగా పాలి భాష నుండి తెలుగు లోకి అనువదించే ప్రాజెక్టును నగరంలోని మహాబోధి సొసైటీ స్వీకరించింది. ఇందులో భాగంగా వెలువడిన మొదటి గ్రంథం ''విశుద్ధి మార్గం''. పాలి – తెలుగు త్రిపిటక ప్రాజెక్టులో భాగంగా ప్రతి మూడు నెలలకోసారి అనువాద గ్రంథాన్ని తీసుకురానున్నట్లు ప్రాజెక్టు కో ఆర్డినేటర్లు ఆంజనేయరెడ్డి, వీరనారాయణరెడ్డి ముఖ్యమంత్రికి వివరించారు. ఈ గ్రంథాలను తెలుగులోకి అనువదించిన ఆర్మూర్ మండలం తిమ్మాపూర్‌కు చెందిన మోక్షానందను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ బిక్షువులు బుద్ధ పాల, ధర్మపాల, మోక్షానంద కూడా పాల్గొన్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం